


నేటి దినపత్రిక


సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 13 జులై 2025 పేజీలు 8


# ప్రైవేట్ పాఠశాలల ఫీజులుం




- విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న అధికార నియంత్రణ "శూన్యం"
- చదువుకునే స్థితి నుండి చదువుకొనే స్థితికి చేర్చిన మన విద్యావిధానం
- ప్రైవేటు, కార్పొరేట్ విద్యతో పేద, మధ్య తరగతి చదువులకు ఆటంకం
- ఫీజుల పెంపు, పుస్తకాలు, యూనిఫాంల కొనుగోలు, కాన్సెప్టులతో దోపిడీ
- జిల్లా అధికారులు చోద్యం చూస్తుండడంతో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వేసవి సెలవులు పూర్తి అయి పాఠశాలలు తెరుచుకున్నా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మాత్రం వాతావరణం చల్లబడినా ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం ధరలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. ప్రయివేట్ పాఠశాలల మోజులో విద్యార్థుల తల్లిదండ్రులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ప్రయివేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించే ఉద్యోగుల పరిస్థితి ఎలా ఉన్నా పేద ప్రజలు, వ్యవసాయ కూలీలు, సామాన్య రైతుల పరిస్థితి మాత్రం మరింతదయనీయంగా మారింది. ప్రయివేట్ పాఠశాలలపై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులను ప్రతి సంవత్సరం పెంచుతున్నాయి. పాఠశాలల్లో కనీస వసతులు కల్పించడం లేదు. ఇరుకు గదుల్లో, అనుభవంలేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో కాంపౌడ్ వాల్స్, ఆటలు ఆడుకొనేందుకు ఆటస్థలాలు లేవు. కనీస వసతులు, క్వాలిఫైడ్ టీచర్స్ లేకపోయినా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక పీజులను వసూలు

మిగతా 2లో

## వరినారుమడులకు సిద్ధమవుతున్న దివిసీమ రైతులు



వివరాలు 8 లో

## ప్రభుత్వ ఆదేశాలు బేకాతర్...

8





## చరిత్రలో లిఖించదగ్గ ప్రాంతం అమరావతి

4లో..

## ఎదుగుదలకు నిజాయితీ, దీక్ష, పట్టుదల ముఖ్యం

యువత కొత్త కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలి

బోస్టన్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కోట సుబ్రహ్మణ్యం


వివరాలు 5లో...

## రాత్రి సమయాలలో "స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో"



విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారిం చాలన్న ముఖ్య ఉద్దేశం తో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి శుక్ర, శనివారాలలో రాత్రి/ తెల్లవారుజాము సమయంలో (02.00 గంటల నుండి 5 గంటల వ్యవధిలో) తిరువూరు హైవే సమీపంలో, జి. కొండూరు హైవే సమీపంలలో, భవానిపురం గొల్లపూడి హైవేల వద్ద పోలీసు అధికారులు స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించు వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున అనగా 2 గంటల నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి జారుకోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు, ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమం వలన చాల వరకు రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు.

## దాతృత్వం పరిమళించి అమ్మవారి గుడికి విరాళం



జగ్గయ్యపేట, జులై 12, మేజర్ న్యూస్ : జగ్గయ్యపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, వారి తనయుడు చల్లా నరేంద్ర యాదవ్ లు వారి జన్మస్థలమైన అనుమంచిపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి దేవస్థాన నిర్మాణానికి అక్షరాల 25 వేల రూపాయలు చెక్ రూపేనా విరాళం అందజేశారు. గ్రామస్తులు చల్ల దుర్గా వైకుంఠరావును వారి కుమారుని అభినందించారు. వారికి ఘన స్వాగతం పలికారు.ఆ చల్లని తల్లి వారి కుటుంబాన్ని ఆశీర్వదించాలని గుడి కమిటీ ప్రతినిధులు కోరారు. ఇందులో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గం వైయస్సార్ సిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు, నంబూరు రవి,సర్పంచ్ పానుగంటి బ్రహ్మానాయుడు,మాజీ సర్పంచ్ యానాల గోపి, బొల్లిగొర్ల రామచంద్రయ్య, సీతయ్య, కోటయ్య, పసుపులేటి సాంబశివరావు,సీతయ్య రాజు, కంపసాటి వెంకటేశ్వర్లు, కంపసాటి ఆదినారాయణ, చిలుకూరి రామ య్య,పోలోటి వెంకట నరసయ్య, సతీష్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు పాత కోటి ఉదయభాను, నిమ్మకాయల వెంకటేశ్వర్లు,పసుపులేటి సత్యనారాయణ, పెరగాల సత్యనారాయణ, పాలెల్లి నరసింహారావు, పసుమర్తి నరేష్,హెచ్ వై డి పాల్ పాస్టర్ గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్దలు తదితరులు వీరందరి ఆధ్వర్యంలో విరాళం అందజేశారు. దాతలకు అనుమంచిపల్లి గ్రామ ప్రజలు బాలయ్య కమిటీ ప్రతినిధులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఆంగ్ల భాష పై పట్టు సాధించాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : పోటీ ప్రపంచంలో కమ్యూని కేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవలసిన అవసరం చాలా ఉందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు.కృష్ణా విశ్వవిద్యాలయం ఆంగ్ల భాష విభాగం సహా ఆచార్యులు డా. ఎం కోటేశ్వరరావు ఆధ్వర్యము లో లేడియాంప్టిల్ సాంఘిక సంక్షేమ కాలేజ్ బాలికల వసతి గృహం – 2 లో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ రంగం లో విస్తృత అవకాశాలు లభిస్తున్న తరుణంలో కమ్యూనికేషన్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవలసిన అవసరం చాలా ఉంటున్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో గత కొన్ని సం. లుగా క్రమం తప్పకుండా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహిస్తూ వందలమందికి కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తున్న కెయూ సహా ఆచార్యులు డా. కోటేశ్వరరావు ను ఉపకులపతి ఆచార్య కె రాంజీ అభినందించారు. కెయూ ఆంగ్ల విభాగం సహా ఆచార్యులు డా. ఎం కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ఇక్కడ చదువుతున్న బాలికలకు ఆంగ్ల భాష పై పట్టు సాధించే ప్రక్రియలో భాగస్వాములు చేయడం కార్యక్రమ ఉద్దేశమన్నారు. స్టార్ విద్యాసంస్థల అధినేత శ్రీరామ్ చేయూతతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, కృష్ణా విశ్వవిద్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల "ఫీజులుం"

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూనేవున్నా, విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఎలాంటి తనిఖీలు చేయడం లేదు. ప్రతి సంవత్సరం తరగతుల వారీగా ఫీజులు నిర్ణయించి, నియంత్రించాల్సిన జిల్లా విద్యాశాఖ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల దోపిడీని అడ్డుకోలేక నేలచూపులు చూస్తుంది. ఫీజుల నియంత్రణకై ఎలాంటి కమిటీలు నియమించక, ఇష్టానుసారంగా యాజమాన్యాలే పెంచుతున్నా తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్న జిల్లా, మండల విద్యాశాఖ అధికారుల తీరుతెన్నులపై ప్రజాగ్రహం వ్యక్తమవుతోంది.

తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే కలిగే ప్రయోజనాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తే ఎక్కువ మంది చేరే అవకాశం ఉంది. ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం కూడా ఉంది. ప్రయివేటు పాఠశాలల్లో ఏటేటా పెరుగుతున్న ఫీజులతో పాటు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాం, షూ తదితర వాటి ధరలు భారంగా మారుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం, షూలు అన్నీ ఉచితంగా అందజేస్తున్నారు. కొందరు దాతలు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పలకలు, పెన్నులు, నోటు పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నారు. అంతేకాకుండా విద్యార్థుల్లో పోషకాహార సమతుల్యం కోసం ఒక్కొక్క వారంలో మెనూ టైంటేబుల్ ప్రకారం 5 రోజులు ఉ దకబెట్టిన గుడ్డును మధ్యాహ్న భోజనంలో ఇస్తున్నారు. ప్రభుత్వం బాలికలకు సైకిళ్ళను ఉచితంగా అందిస్తుంది. గత సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీషు మీడియంను ప్రారంభించారు. కానీ కేవలం ప్రయివేట్ విద్యపై మోజుతో ఎంతో మంది పేదలు సైతం పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపకుండా కూలినాలి చేసి కష్టపడిన సొమ్ముతో ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలకు పంపుతూ ఏటా వేల రూపాయల్లో దోపిడీకి గురవుతున్నారు.

ఈ సంవత్సరం ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు పెంచారు. అదనంగా డీజిల్ ధరలు పెరగడంతో వాహనాల మెయింటెనెన్సు కోసం బస్ ఫీజులు కూడా పెంచారు. అలాగే అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. తరగతిని బట్టి రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు గుంజుతున్నారు. 10వ తరగతి విద్యార్థులకు రూ.50 వేల నుండి 75వేల వరకు వసూలు చేస్తున్నారు. దీనికి తోడు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, షూ వంటి వాటిని తమ వద్దనే కొనాలని నిబంధనలు విధిస్తూ యిబ్బందులకు గురిచేస్తున్నారు. ఎల్కేజి విద్యార్థుల నుంచి పుస్తకాల ఫీజు, పరీక్ష ఫీజులంటూ రూ.800 నుంచి రూ.1000 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. జూన్ నెలలో పాఠశాలల ప్రారంభం కావడంతో బయట మార్కెట్లో కూడా నోట్బుక్స్, బ్యాగులు, పెన్నులు, పెన్సిల్లు. షూ తదితర సామాగ్రిపై ధరలు అమాంతంగా పెంచడంతో విద్యార్థుల తల్లిదండ్రులు బెంబేలెత్తిపోతున్నారు. ఒక నోట్ బుక్ ధర రూ.5 నుంచి రూ 10 వరకు ఈ ఏడాది పెరిగినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో తడిసి మోపెడయి తల్లిదండ్రులు కక్కలేని మింగలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టి దోపిడీని నివారించి పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి




నందిగామ, జులై 12, మేజర్ న్యూస్:పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. స్మార్ట్ మీటర్లను తొలగించాలి అని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నందిగామలో 11,12 వార్డుల్లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, కె.గోపాల్ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, మళ్లీ పెంచబోమని కూటమి పార్టీలు ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. కానీ ఏడాదిగా విద్యుత్ బిల్లులు విపరీతంగా పెంచింది. రు.15,485 కోట్ల సర్దుబాటు చార్జీల భారం జనంపై వేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానానికి భిన్నంగా ఛార్జీలు పెంచడం సరికాదు. గత ప్రభుత్వం రూ.1750 కోట్లు ముడుపులు తీసుకుని అదానీ సంస్థతో 25 ఏళ్ల పాటు అధిక రేట్లకు సోలార్ విద్యుత్ సరఫరా చేసే ఒప్పందాన్ని సెకి సంస్థ ద్వారా చేసుకున్నారు. దీనివలన లక్షా 20వేల కోట్ల రూపాయల భారం వినియోగదారులపై పడుతుంది. కూటమి ప్రభుత్వం ఈ అవినీతి ఒప్పందాన్ని రద్దు చేయకుండా కొనసాగించడం ప్రజలకు పెనుభారం. ఇప్పటికైనా ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలి. కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను పునః సమీక్షించాలి.విద్యుత్ స్మార్ట్ మీటర్లను పగలకొట్టాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి నేతలు పిలుపునిచ్చారు. కానీ మాటతప్పి కూటమి ప్రభుత్వం అదానీ సంస్థకు చెందిన అవే స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నది. ఇప్పటికే వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్లు పెట్టి భారీగా బిల్లులు వసూలు చేస్తున్నారు. నివాస గృహాలకు కూడా పెడుతున్నారు. ఈ మీటర్ల ఖరీదు కూడా వినియోగదారుల నుండి వసూలు చేస్తామని నోటిఫికేషన్లో పేర్కొన్నారు. అందుకే సి.పి.ఎం.పార్టీ ఈ క్రింది డిమాండ్లపై పోరాడుతున్నది. ప్రజలను చైతన్యం చేస్తున్నది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి విద్యుత్ భారాలు రద్దు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కమిటీ నాయకులు కర్రి వెంకటేశ్వర్రావు, జి గోపి నాయక్, షేక్ హుస్సేన్, పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




గన్నవరం, జులై 12, మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నేతృత్వంలోని తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ గత ఏడాదికాలంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం బకాయిలను తాము అధికారం చేపట్టిన వెంటనే చెల్లించినట్లు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రైతుల వద్ద నుండి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, ధాన్యం సొమ్మును నెలలోపు రైతుల అకౌంట్లో జమ చేసినట్లు తెలిపారు. ఏడాది ప్రకృతి అనుకూలించడంతో కృష్ణా డెల్టాకు సకాలంలో సాగునీటిని విడుదల చేశామన్నారు. గత ఐదేళ్లుగా సాగునీటి కాలువల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో కాలువలు పూడుకుపోయి రైతులకు సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతుల ఇబ్బందులను గమనించిన తమ ప్రభుత్వం వర్షాలు ప్రారంభం కావడానికి ముందే పంట కాలువల మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ద్వారా పంటకాలువల పూడికలు తీయించి సాగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని అర్హత గల రైతులందరికీ ఈ పథకం వర్తింప చేస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు తదితర యంత్ర పరికరాలు రాయితీ పై ఇస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా ఆధునీకరణ అభివృద్ధి పనులకు ఈ ఏడాది కాలంలో రూ.85 లక్షల ఖర్చు చేసినట్లు వివరించారు. పాడి రైతులకు సహాయం చేయూత నిచ్చేందుకు రూ. 3.26కోట్ల ఖర్చుతో 186 మినీ గోకులం షెడ్లు నిర్మించినట్లు యార్లగడ్డ వివరించారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయాల రాజేశ్వరావు, కొలుసు రవీంద్ర, గొడ్డల చిన్న రామారావు, మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోసూరి వెంకటేష్, అన్నే అంజి బాబు, అన్నే హరి కృష్ణ, మల్లంపాటి బన్ను, మూల్పూరి లక్ష్మి ప్రసాద్, గూడపాటి దుర్గ ప్రసాద్, కోనేరు సందీప్, ముల్పూరి భాను, జస్టి కిషోర్, రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల సూర్యం, గుడవల్లి నరసయ్య, అల్లా గోపాలకృష్ణ, దొంతు చిన్న, బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, కొమ్మరాజు సుధీర్, కసర్నేని రంగబాబు, పుట్ట సురేష్, తంగిరాల శ్రీనివాస్, తెలుగు యువత నాయకులు పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, జనసేన నాయకులు చిమట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్‌ను ప్రవేశపెట్టిన క్రాంప్టన్



**విజయవాడ, జులై 2025, మేజర్ న్యూస్ :** నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కొనసాగించడం ఓ సవాలుగామారిన సమయంలో, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఆవిష్కరించిన అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్ ఈ అవసరానికి సమర్థమైన పరిష్కారంగా నిలుస్తోంది. ఇదిబిజీగా వుండే, ఆరోగ్యంపై దృష్టి కలిగిన వినియోగదారుల కోసం రూపొందించిన ఈ తదుపరి తరంకాంపాక్ట్ ఉపకరణం, 'హెల్తీ ఛాయిసెస్ మేడ్ ఈజీ' అనే నినాదానికి అనుగుణంగా, రోజువారీపోషణ అవసరాలను సులభతరం చేయడాన్ని లక్ష్యంగా తీసుకుంది. ఆధునిక వంటగదులకు సజావుగా సరిపోయేలాఆలోచనాత్మకంగా రూపొందించబడింది. భారత మార్కెట్‌లో విశాలమైన వినియోగదారుల ఆదరణను పొందినవిశ్వసనీయ బ్రాండ్‌గా, క్రాంప్టన్ ఆరోగ్యవంతమైన జీవనశైలికి అనుగుణంగా ఉండే వినూత్నమరియు అర్థవంతమైన పరిష్కారాల అభివృద్ధికి క్రాంప్టన్ కట్టుబడి ఉంది. ఉదయం హడావిడిగా వుండే జీవితంలో, తాజా, పోషకాహారంతో కూడినభోజనం సిద్ధం చేయడం చాలా మందికి సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో, వర్కింగ్ ప్రొఫెషనల్స్మరియు యువ కుటుంబాలు ప్రాసెస్ చేసిన ఆహారాలు కాకుండా, వేగవంతంగా, పరిశుభ్రంగా,విశ్వసనీయ ఆహార తయారీకి అవకాశం కల్పించే పరిష్కారాలవైపు దృష్టి మళ్లిస్తున్నారు. ఈమారుతున్న అవసరాల దృష్ట్యా, క్రాంప్టన్ ప్రవేశపెట్టిన అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్‌అనేది ఆరోగ్యకరమైన జీవనశైలిని సులభతరం చేయడానికి రూపొందించిన ఆధునిక, నమ్మదగిన పరిష్కారం. శక్తివంతమైన 400 వాట్ల మోటార్‌తో, ఈ సొగసైన బ్లెండర్ తక్కువ సమయంలో గరిష్ఠ ఫలితాలనుఅందిస్తూ సౌలభ్యం, సామర్థ్యాన్ని సమర్థవంతంగా మిళితం చేస్తుంది. రోజువారీ ఆరోగ్యకరమైనభోజన తయారీని సులభతరం చేయడం ద్వారా, క్రాంప్టన్ వ్యక్తిగత ఆరోగ్యం లక్ష్యాలకు తోడ్పడడమేకాకుండా, పోషణ, శ్రేయస్సు, సమతుల్య జీవనశైలి వైపు వినియోగదారుల దృష్టిని మారుస్తూ,ఒక అర్థవంతమైన మార్గదర్శకుడిగా నిలుస్తోంది. నూతన ఆవిష్కరణ గురించి మాట్లాడుతూ, మిస్టర్ కేతన్ చౌదరి, పిఎల్ హెడ్- స్మాల్ డొమెస్టిక్ అప్లయెన్సెస్, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ఇలా అన్నారు, "నేటి వినియోగదారులు కేవలం ఉపకరణాల కోసం మాత్రమే కాకుండా, వారిజీవనాన్ని మెరుగుపరిచే పరిష్కారాలను ఆశిస్తున్నారు. అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్ద్వారా, మేము లక్ష్యంగా పెట్టుకున్నది పనితీరు మాత్రమే కాకుండా, డిజైన్, వినియోగదారునిఅనుభవంలోనూ శ్రేష్ఠతను అందించడాం కూడా. పని ముందు హడావిడి అయినా సరే, లేక కుటుంబానికి ఆరోగ్యకరమైన ఎంపికలను తయారుచేయాలన్న ప్రయత్నమైనా సరే, ఈ ఉత్పత్తి నిజ జీవిత అవసరాలనుదృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. భారతీయ గృహాలలో స్మార్ట్, ఆరోగ్యకరమైన జీవనానికిక్రాంప్టన్‌ను పర్యాయపదంగా మార్చే మా ప్రయాణంలో ఇది మరో ముఖ్యమైన అడుగు."క్రాంప్టన్ అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్ ఇప్పుడు భారతదేశంలోనిఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో రూ. 5,299ల వద్ద అందుబాటులో ఉంది. ఈ కొత్త ఆవిష్కరణతో, ఆహార తయారీ విభాగంలో క్రాంప్టన్ తన ఉనికినిమరింత బలోపేతం చేస్తోంది. ఇది ఆరోగ్యకరమైన అలవాట్లను అవలంబించాలని చూస్తున్న వినియోగదారులకు, ఒక్కసారి ఒక్క మిశ్రమం ద్వారా ఆరోగ్యాన్ని సులభతరం చేస్తూ, కాంపాక్ట్ అయినా శక్తివంతమైనపరిష్కారాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# 'సబ్సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్' పేరుతో జీవిత బీమాపై అవగాహన క్యాంపెయిన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జీవిత బీమా పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు శనివారంసబ్సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్' పేరుతో నగరంలో బీమాపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా అవగాహన కమిటీ సభ్యులు మాట్లాడుతూనేషనల్ ఇన్సూరెన్స్ అకాడమీడిసెంబర్ 2023 అధ్యయనం ప్రకారం,భారతదేశం ఎక్కువ జీవిత బీమా రక్షణ లోటు ఎదుర్కొంటోందన్నారు ఇది 2019లో 83 శాతం నుండి 2023లో 87 శాతం కి పెరిగింది. ఈ లోటు 18%-%35 సంవత్సరాల వయస్సు గల వారిలో మరింత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇది 90% మించిందని, ఈ పెరుగుతున్న లోటు కుటుంబాల ఆర్థిక భద్రత, ఆకాంక్షలకు తీవ్రమైన ముప్పు కలిగిస్తుందన్నారు. భారతదేశంలోని అన్ని జీవిత బీమా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీమా అవగాహన కమిటీ ఈ సవాలును పరిష్కరించడానికి, సబ్సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ అనే జాతీయ ప్రచారంలో తదుపరి దశ ప్రారంభించిందన్నారు. ఈ చొరవ ప్రతి భారతీయుడిని, కొత్త ఉత్సాహంతో, జీవిత బీమాను వారి ఆర్థిక ప్రయాణానికి పునాదిగా చేసుకోవడానికి, పెరుగుతున్న అవగాహనను అర్థవంతమైన చర్యగా మార్చడానికి ప్రేరేపిస్తూనే ఉంటుందన్నారు. ప్రధానంగా, ఈ ప్రచారం పొదుపులు పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తూ ఆర్థిక రక్షణను తిరస్కరించే సాధారణ అలవాటును సవాలు




చేస్తుందన్నారు. జీవిత బీమా ఏదైనా సురక్షితమైన ఆర్థిక ప్రణాళికకు ప్రారంభంగా ఉండాలని ఇది నొక్కి చెప్తుందని, పిల్లల విద్య,ఇంటి యాజమాన్యం, పదవీ విరమణ వంటి ఎక్కువ కాలం లక్ష్యాలకు బలమైన పునాది అందిస్తుందన్నారు. వినియోగదారులలో ప్రవర్తనా మార్పును పెంచడానికి, జీవిత బీమా పరిష్కారాలగురించి అవగాహన, వ్యాప్తిని పెంచడానికి ఈ ప్రచారం ఏడాది పొడవునా ప్రణాళిక చేయబడిందని, టెలివిజన్, డిజిటల్, ప్రింట్, అవుట్‌డోర్ మొదలైన బహుళ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అమలు చేయబడుతుందని చెప్పారు.

# టాటా డిజిటల్‌తో భాగస్వామ్యం చేసుకున్న జొమాటో

**విజయవాడ, జులై 12, మేజర్ న్యూస్ :** లక్షలాది మంది భారతీయులకు ఫుడ్ ఆర్డరింగ్ అనుభవాన్ని మరింతగా మెరుగుపరచడానికి చేపట్టిన ఒక ముఖ్యమైన చర్యలో భాగంగా ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్ అయిన జొమాటో, టాటా డిజిటల్‌తో భాగస్వామ్యాన్ని చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంతో టాటా డిజిటల్ యొక్క కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ - టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ (న్యూకార్డ్) ను ఉపయోగించి జొమాటోలో తమ ఫుడ్ ఆర్డర్‌ల కోసం చెల్లించే వినియోగదారులకు అసాధారణ విలువను తీసుకురావడానికి రూపొందించిన డిస్కౌంట్ ఆఫర్ ప్రోగ్రామ్‌ను పరిచయం చేస్తుంది. టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ (న్యూకార్డ్) లో టాటా డిజిటల్ కో-బ్రాండింగ్ భాగస్వామి కాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కార్డ్ జారీదారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా, జొమాటోలో న్యూకార్డ్‌ని ఉపయోగించే కస్టమర్‌లు ఇప్పుడు ప్లాట్‌ఫామ్ ద్వారా చేసే ప్రతి లావాదేవీపై జొమాటో మనీ రూపంలో 10% వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందుతారు. ఈ ఆఫర్ 99 రూపాయలు కనీస ఆర్డర్ విలువతో అన్ని ఫుడ్ డెలివరీ ఆర్డర్‌లపై చెల్లుబాటు అవుతుంది. ఈ క్రెడిట్‌లను భవిష్యత్ ఆర్డర్‌ల కోసం సౌకర్యవంతంగా ఉపయోగించవచ్చు, ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన ఆహార ధరను ఇది సమర్థవంతంగా తగ్గిస్తుంది, పునరావృత కొనుగోళ్లను ప్రోత్సహిస్తుంది. ఈ భాగస్వామ్యం, వినియోగదారుల సౌలభ్యాన్ని మెరుగుపరచడంతోపాటు టాటా డిజిటల్ యొక్క డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థతో అనుబంధాన్ని మరింతగా పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. న్యూకార్డ్ వినియోగదారులు జొమాటోలో రివార్డుల నుండి ప్రయోజనం పొందడమే కాకుండా, న్యూకాయిన్‌లను కూడా పొందుతారు, వీటిని టాటా న్యూ యాప్‌లో అందుబాటులో ఉన్న వివిధ రకాల ఉత్పత్తులు, సేవలలో రీడీమ్ చేసుకోవచ్చు - ఇది నిజంగా సమగ్రమైన డిజిటల్ జీవనశైలి




అనుభవంగా మారుతుంది. ఆఫర్ యొక్క ముఖ్యాంశాలు: ఫుడ్ ఆర్డర్‌లపై జొమాటో మనీ రూపంలో 10% వరకు క్యాష్ బ్యాక్. కనీస విలువ రూ. 99తో అన్ని ఆర్డర్‌లపై ఆఫర్ వర్తిస్తుంది. జొమాటోలో లావాదేవీలు చేసే న్యూకార్డ్ వినియోగదారులకు ప్రత్యేకంగా అందుబాటులో ఉంది. పొదుపు, విధేయతను ప్రోత్సహించడానికి భవిష్యత్తులో జొమాటో ఆర్డర్‌ల కోసం క్యాష్ బ్యాక్‌ను ఉపయోగించవచ్చు."కస్టమర్ ప్రయాణాన్ని మరింత ప్రతిఫలదాయకంగా మార్చడానికి టాటా న్యూతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ భాగస్వామ్యం మరింత మందికి మెరుగైన ఆహారాన్ని అందించాలనే మా లక్ష్యంలో ఒక ముందడుగు. ఇప్పుడు న్యూకార్డ్ వినియోగదారులకు ప్రత్యేక ప్రయోజనాలతో మెరుగుపరచబడింది, అర్హత కలిగిన ఆర్డర్‌లపై జొమాటో మనీలో 10% వరకు క్యాష్‌బ్యాక్ కూడా ఉంది. జొమాటో పై భవిష్యత్తులో చేయబోయే ఆర్డర్‌లలో ఈ క్యాష్‌బ్యాక్‌ను ఉపయోగించవచ్చు, టాటా న్యూ యొక్క సౌకర్యవంతమైన, బలమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థ ద్వారా మరింత పొదుపును అందిస్తుంది" అని జొమాటో ఉత్పత్తి వైస్ ప్రెసిడెంట్ రాహుల్ గుప్తా అన్నారు." జోమాటోతో ఈ భాగస్వామ్యం సహజమైన ప్రక్రియ. మేమందరం మా కస్టమర్ల జీవనశైలిని మెరుగుపరచడం గురించి ఇక్కడ ఉన్నాము. ఆహారం యొక్క ఆనందాన్ని పొందడం కంటే మెరుగైన మార్గం ఏముంటుంది ? నేటి డిజిటల్-ఫస్ట్ ప్రపంచంలో, ఈ భాగస్వామ్యం, మా న్యూకార్డ్ హోల్డర్లకు మరింత సౌలభ్యం, విలువను అందించడానికి అనుమతిస్తుంది" అని టాటా డిజిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అధ్యక్షుడు గౌరవ్ హజ్రతి అన్నారు. భారతదేశం డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీలో విపరీతమైన వృద్ధిని చూస్తుండటంతో, ఈ భాగస్వామ్యం దేశవ్యాప్తంగా సాంకేతికత-అవగాహన ఉన్న, సౌకర్యాన్ని కోరుకునే వినియోగదారులకు మెరుగైన ప్రయోజనాలను, ఎక్కువ విలువను అందించే ఉమ్మడి దృక్పథాన్ని నొక్కి చెబుతుంది.



## కనపడని డేగ కన్నుల డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఏ ప్రదేశంలో అయితే నేరాలు జరిగేందుకు అవకాశం ఉంటుం దో ఆ ప్రదేశాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపడుతూ ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలతో ఆకతాయిల ఆట కట్టిస్తున్నారు కృష్ణా జిల్లా పోలీస్ యంత్రాంగం. అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆధ్వర్యంలో కనపడని డేగ కన్నుల డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టం చేసి అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడుతున్నారు. అందులో భాగంగా శనివారం ఆర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కోనేరు సెంటర్ మార్కెట్ రోడ్డులో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్నారని గుర్తించి, మద్యం సేవిస్తున్న ఇద్దరిని అదుపులోనికి తీసుకొని, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

## ఈ నెల 17న బెంట్లీ ఇన్నోవేషన్ డే

**విజయవాడ మేజర్ న్యూస్ :** స్మార్ట్ సిటీలు, హై-స్పీడ్ రైలు నుండి డిజిటల్ నీటి వ్యవస్థలు, స్థిరత్వంతో కూడిన ఇంధన నెట్‌వర్క్‌ల వరకు మౌలిక సదుపాయాల పరంగా పరివర్తన దశలో భారతదేశం ఉంది. హైదరాబాద్‌లో ఈ నెల 17న ది లీలా హోటల్‌లో ఇన్నోవేషన్ డేను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ బెంట్లీ సిస్టమ్స్ నిర్వహించనుంది. భారతదేశ మౌలిక సదుపాయాల రంగాలలో అర్థవంతమైన పురోగతిని నడిపిస్తున్న డిజిటల్ ట్విన్స్, జియోటెక్నికల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అన్వేషించడానికి ప్రభుత్వం, పరిశ్రమ, సాంకేతిక నాయకులను ఒకచోట చేర్చనుంది. బెంట్లీ ఇన్నోవేషన్ డేలో పాల్గొనటానికి ఆసక్తి కలిగిన వ్యక్తులు బెంట్లీ ఇన్నోవేషన్ డే హైదరాబాద్ 2025 వద్ద నమోదు చేసుకోవచ్చు.

## నేడు, రేపు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పమిడిముక్కల జూలై 12 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల సబ్ స్టేషన్ లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఈ నెల 13 14 తేదీలలో సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ బి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని కపిలేశ్వరపురం, హనుమంతపురం, ముళ్ళపూడి, ఐనంపూడి, వేల్పూరు, వీరంకి, అమీనపురం, వీరంకిలాకు, పమిడిముక్కల, పైడికొండలపాలెం, ఆగినపర్రు, మామిళ్లపల్లి, మేడూరు, ముదిరాజ్ పాలెం గ్రామాల కు ఆది సోమవారాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. పైన పేర్కొన్న రెండు రోజులలో మధ్యాహ్నం 2 గంటల నుండి 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. కావున ఆయా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.



### 40 మందికి దుప్పట్ల పంపిణీ, 70 మందికి అన్నదానం

**గుడ్లవల్లేరు జూలై 12 మేజర్ న్యూస్ :** హై 5 యూత్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు డాక్టర్ పి వి పి అంజనీ కుమారి పుట్టినరోజు సందర్భంగా హై 5 యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలంలోని బంటుమిల్లి లాకుల పక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేద కుటుంబాలైన 40 కుటుంబాలకు దుప్పట్లు, 70 మంది కి అన్నదానాన్ని నిర్వహించడం జరిగిందని సంస్థ అధ్యక్షులు గోత్రు నాగబాబు అన్నారు. ఈ సందర్భంగా హై 5 యూత్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ కొల్లిపర అనసూయ పార్థసారధి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న తరుణంలో ఈ రోజున గౌరవ సలహాదారులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్న అంజనీ కుమారి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ కళివరపు రంగారావు, మంగళగిరి దుర్గరాజు సభ్యులు మద్దాల వెంకటేశ్వరరావు, గురజ సాంబశివరావు, బోడపాటి రాజకుమార్, దేవి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

### జగ్గయ్యపేట కోర్టును సందర్శించిన కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి



**జగ్గయ్యపేట, జులై 12, మేజర్ న్యూస్ :** సాధారణ తనికీలలో భాగంగా జగ్గయ్యపేట కోర్ట్‌కు విచ్చేసిన కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి. కృష్ణాజిల్లాలో గల కోర్టుల పనితీరు, సబ్ జైళ్ల నిర్వహణ తనికీలలో భాగంగా శనివారం కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి జగ్గయ్యపేట కోర్ట్ ప్రాంగణం, సబ్ జైలును సందర్శించారు. సంబంధిత సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు మంజురూ దశలో వున్న సబ్ కోర్ట్ దస్త్రంపై త్వరితగతిన నివేదికను హైకోర్టు వారికి అందజేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కే.వి.రామకృష్ణయ్య, నందిగామ న్యాయమూర్తి షేక్ రియాజ్ కోర్ట్ సిబ్బంది, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, బార్ అసోసియేషన్ వెల్ఫేర్ వింగ్ పర్యవేక్షకుడు గండికోట శ్రావణ్ కుమార్, దాసరి నాగేశ్వరావు, దామల సంతోష్, కారుపాటి వీరాస్వామి, డి. రత్నబాబు, మన్నెం మురళి తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ పదవీ విరమణ అభినందన సభ



**నాగాయలంక జూలై 12 మేజర్ న్యూస్:** మండలంలోని ఎల్. ఈ.ఎఫ్ ప్రధానోపాధ్యాయుడు సబ్బినేని బాబు భవాని వరప్రసాద్ ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా కృష్ణాజిల్లా యూ.టీ.ఎఫ్ శాఖ వారి ఆధ్వర్యంలో పదవి విరమణ అభినందన సభ నాగాయలంక గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపఆవరణంలో జరిగినది కార్యక్రమానికి యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు జిల్లా అధ్యక్షులు షోకావత్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి బి. కనకారావు జిల్లా గౌరవ అధ్యక్షులు లెనిన్ బాబు జిల్లా కార్యదర్శి గోపాలకృష్ణ మాజీ అవనిగడ్డ శాసన సభ్యులు అంబటి శ్రీహరి ప్రసాద్ అవనిగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనకా. రఘురాం ప్రసాద్ విచ్చేసి సబినేని బాబు భవాని వరప్రసాద్ సేవలను కొనియాడుతూ వారితో పాటు విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులతో కలిసి చదువు వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించి ప్రతి ఒక్క విద్యార్థి విద్యాభివృద్ధిలో బాగా చదువులు నేర్చుకొని ఉన్నత విద్యను అధిరోహించాలని కోరుతూ అభినందన సభ ఏర్పాటు చేసినారు వారు చేసిన సేవలను కొనియాడి సన్మానము చేసినారు అభినందన సభ ముగించిన పిదప ఉపాధ్యాయులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి పెద్దలు బాల్యమిత్రులతో కలిసి సహసంపత్తిగాభోజనము చేసి కార్యక్రమమును జయప్రదం చేసినారు.

# చరిత్రలో లిఖింపదగ్గ ప్రాంతం అమరావతి



**విజన్ 2040 నాయకుడు చంద్రబాబు**

**మాజీ మంత్రి వసంత నాగేశ్వరావు**

**నందిగామ, జులై 12, మేజర్ న్యూస్ :** అమరావతి దేవతల కాలం నుంచి రాజధానిగా ఉన్న విషయం మనందరికీ తెలిసిందే. మరోసారి దేవతల రాజధాని అమరావతిని ఆంధ్రుల రాజధానిగా చంద్రబాబు నాయిడు ఏర్పాటు చేసి మనందరి కలలను సాకారం చేశారని మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరావు స్పష్టం చేశారు. నందిగామ మండలం ఐతవరం గ్రామంలో శనివారం మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరావు తన నివాసంలో మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంత మంది సీనియర్ నాయకులు రాజధానికి వేల ఎకరాలు భూములు ఎందుకు అని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నారు.విజన్ 2047 ద్వారా రాజధాని అభివృద్ధి కోసం 40 వేల ఎకరాలు భూమి అవసరం అని భవిష్యత్తుతరాల వారిని దృష్టిలో పెట్టుకుని ముందుచూపుతో రాష్ట్ర అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చాలా గొప్పదని పేర్కొన్నారు.అమరావతి అనేది ఈ కాలంనాటి రాజధాని కాదు – శాతవాహన కాలం నాడే రాజధాని అమరావతి అని గుర్తు చేశారు.ఇక్కడి నుండి విదేశాలకు వెళ్లడం కాదు విదేశాల నుంచే అమరావతికి వచ్చేటట్లు ఉండాలనే అలోచన అలాంటప్పుడు 40 వేల ఎకరాలు చాలా అవసరమని పలువురు విషయాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పెద్ద పెద్ద పరిశ్రమలు రావాలి అంతర్జాతీయ ప్రమాణాలతో అనేక విద్యా సంస్థలు విమానాశ్రయాలు స్టేడియం లు ఏర్పాటు కోసం సమృద్ధిగా వనరులు కల్పించడానికి చంద్రబాబు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు.హైదరాబాదు నుండి రాజధాని లేక ఉత్త చేతులతో వచ్చామని చంద్రబాబు తన మేధస్సుతో రాజధానిని అమరావతిగా ఏర్పాటు చేసి అహర్నిశలు శ్రమిస్తున్నారని పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత ఒక చంద్రబాబు నాయుడుది అని తెలిపారు. ఇప్పటివరకు 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్న అని ప్రతి ఒక్క రైతుని గుర్తు చేసుకున్నారు.గత ప్రభుత్వం విమర్శలు తప్ప అభివృద్ధి జరగలేదని రాజధాని పేరుట కాలయాపన చేశారని జగన్మోహన్ రెడ్డి పై మండిపడ్డారు.రాజధాని అమరావతి అభివృద్ధి చెందితే దేశాలే మన వైపు చూస్తాయని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని పలు విషయాలపై మీడియాతో చర్చించారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోండి



**పామర్రు జులై 12 మేజర్ న్యూస్ :** గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సూచించారు. పామర్రు మండల పరిధి లోని కొండిపర్రు గ్రామంలో ప్రగతిపథంలో పామర్రు అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, నాయకులతో కలిసి ఆయన సమీక్ష చేశారు. గత ఏడాది కాలంలో ఆ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు, చేయవలసిన పనులపై ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యలను పరిష్కరించే క్రమంలో స్థానిక నాయకుల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని కోరారు. ప్రజల నుండి నేరుగా తనకు ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హునికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సక్రమంగా పనిచేయాలని కోరారు. అన్ని శాఖల అధికారులతో ఆ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు, చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ జి.రవికాంత్, ఎండిఓ కె.జ్యోతి, పంచాయతీరాజ్ ఏఈ రామారావు, వ్యవసాయ అధికారి వి. శివనాగరాణి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ శ్రావణి, ట్రాన్స్ కో ఎఇ సుందరరావు, ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ తదితర అధికారులతో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, గ్రామ సర్పంచి పసుపులేటి రుక్మిణి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మీదాసు, మండల అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కార్యదర్శి ఈడే నాని, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, నూకారపు వీరాంజనేయులు పాల్గొన్నారు.



### ఆర్ అండ్ బి రోడ్డు పై గుంతలను పూడ్చిన జనసైనికులు

**పామర్రు జులై 19 మేజర్ న్యూస్:** పామర్రు– చల్లపల్లి ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో రోడ్డుపై గుంతపడి ద్విచక్ర వాహనదా రులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన జనసేన నాయకులు గుంతలు పూడ్చారు. జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ ఆదేశాల మేరకు ఎర్రంశెట్టి వీరాస్వామి, జనసేన కార్యకర్తలు కలిసి గుంతను పూడ్చి వాహదారులకు ఇబ్బందులు లేకుండా చేశారు. దీంతో ద్విచక్ర వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు సేవలు అందించి వారి మన్ననలు పొందాలి

**బుద్ధవరం సొసైటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో తులసి మోహన్**






**గన్నవరం మేజర్ న్యూస్ :** రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు రుణాలు అందించి వారి మన్ననలు పొందాలని టిడిపి మండల అధ్యక్షుడు గూడపాటి తులసి మోహన్ అన్నారు. మండలంలోని బుద్ధవరం పిఏసిఎస్ చైర్ పర్సన్ గా ముద్రబోయిన శ్రీనివాసరావు, డైరెక్టర్ లుగా గుర్రం రవి సత్యనారాయణ, మన్నే శ్రీనివాసరావు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తులసి మోహన్ మాట్లాడుతూ, సొసైటీని మరింత లాభాల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. రైతుల అభ్యున్నతి కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు అందజేయలన్నారు. రైతులు సొసైటీకి రాగానే వారి పని పూర్తి చేసి పంపేలా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సొసైటీ భవనం మరమ్మతులకు గురైందని మరమ్మతులు చేయించడమా, కొత్త భవనం నిర్మించడం చేపట్టాలని పలు రైతులు కొత్త పాలకవర్గానికి సూచనలు చేశారు. చైర్ పర్సన్ ముద్రబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ, అందరి సహకారంతో సొసైటీని అభివృద్ధిలో ముందు ఉంచుతానని తెలిపారు. తనపై నమ్మకంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చి ఆయన కేడీసీసీ బ్యాంక్ ను ఏ విధంగా రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచారో అదే స్ఫూర్తితో సొసైటీని తీర్చి దిద్దుతానని తెలిపారు. సర్పంచ్ బడుగు బాలమ్మ, గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని, గొంది నరేంద్ర, డిసి చైర్మన్ కొసరాజు రాము, గూడవల్లి నాగేశ్వరరావు, ముప్పిడి ప్రవీణ్ కుమార్ (దొరబాబు), చోడవరపు ధర్మారావు, కారంపొడి సాంబశివరావు, కంభంపాటి లక్ష్మి, గండికోట గోవర్ధన్, కర్నాటి నాగార్జున, గండికోట వెంకటేశ్వర రావు, తాడిపత్రి నాగరాజు, తాడిశెట్టి రవి, సొసైటీ సీఈవో వల్లభనేని శ్రీనివాసరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎదుగుదలకు నిజాయితీ, దీక్ష, పట్టుదల ముఖ్యం



### యువత కొత్త కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలి

### బోస్టన్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కోట సుబ్రహ్మణ్యం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చిన్ననాటి నుండే జీవితంపై అవగాహన ఏర్పరచుకుని, జీవితంలో స్థిరపడి, పదుగురికి ఉపయోగపడి ఆదర్శంగా ఉండాలని కృషి, పట్టుదలతో ఉన్న వ్యక్తులు ఖచ్చితంగా విజయం సాధిస్తారు. అటువంటి గొప్ప వ్యక్తుల్లో ఒకరు బోస్టన్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కోట సుబ్రహ్మణ్యం. నిజాయితీగా కష్టపడి వందల కోట్లు సంపాదించిన తన చిన్ననాటి కష్టాలను మర్చిపోకుండా ' ఇది నా జీవితం' అని చెప్పుకొని, గొప్ప గొప్ప వ్యక్తులతో ప్రశంసలు అందుకున్నారు... అందుకుంటున్నారు డాక్టర్ కోట సుబ్రహ్మణ్యం. నిరుపేద అనే నాలుగు అక్షరాల నుండి శ్రీమంతుడు వరకు ఎదిగిన వైనం అద్వితీయం. తన జీవితానుభవాలను పాఠాలుగా మార్చుకుని ఎందరెందరికో ఆదర్శంగా నిలిచిన కోట, కోట్లాది రూపాయలను దానధర్మాలకు వ్యయం చేస్తూ మానవ జీవితానికి అర్థం చెబుతున్నారు. చిన్ననాటి నుండి పట్టుదల కలిగి విలువలను దిగజార్చుకోకుండా తనలో దాగి ఉన్న సృజనాత్మక శక్తితో సాగించిన ప్రయాణం అనితర సాధ్యం. సుబు కోట ప్రయాణాన్ని ఒక్కసారి పరికిద్దాం. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన కోట సుబ్రహ్మణ్యం ఈనాడు వందల కోట్ల సామ్రాజ్యానికి అధిపతి. వందలాదిమంది ఉద్యోగులు. ఇంతటి ఉన్నత స్థితికి ఎదగడానికి ఆయన పట్టుదల, కృషి, నిజాయితీ, పదుకురికి సహాయం చేయడమే. ఒక్కసారి ఆయన జీవితంలో జరిగిన సంఘటనలను మననం చేసుకుంటే... కోట సుబ్రహ్మణ్యం ప్రీ ఇంజినీరింగ్ పరీక్షలు రాసేటప్పుడు తండ్రి చనిపోయాడు. తండ్రి పార్థివ దేహం ఇంట్లో ఉండగానే, తన్నుకొస్తున్న దుఃఖాన్ని దిగమింగి పరీక్ష రాశారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు, తండ్రి మృతి చెందాడని పరీక్ష రాయకుండా ఉంటే ఈనాడు ఆయన జీవితం ఎలా ఉండేదో. గాని ఖచ్చితంగా ఆయన మరో వ్యాపారంలోనైనా ఉన్నత స్థితిలో ఉండేవారు. ఎందుకంటే పట్టుదలతో ఎదిగి స్థిరపడాలన్న



తపన, కఠోర పరిశ్రమ వల్లనే ఈ స్థితికి రాగలిగారు. ఉపకార వేతనాలు, స్నేహితుల సహాయంతో ఖరగ్పూర్‌లో ఐఐటి చదివిన ఆయన తన కలలను నిజం చేసుకోవడానికి 8 డాలర్లతో 1968లో అమెరికా వెళ్లారు. మొదటిసారిగా 'ఏడంటా' అనే స్టార్ట్ అప్ కంపెనీలో ప్రోగ్రామర్‌గా చేరారు. ఆ తర్వాత బోస్టన్ వచ్చారు. అక్కడ 17 సంవత్సరాల పాటు డేటా జనరల్గా ఒక కంపెనీ చేశారు. అదే సమయంలో సొంతంగా పాస్ వార్డ్ సిస్టం అనే కంపెనీ పెట్టారు. స్థిరాస్తి వ్యాపారం మొదలు పెట్టారు. ఆ తర్వాత విజయవాడలో 'వాణి ఫిలిమ్స్' పేరుతో పంపిణీదారునిగా అమెరికాలో తెలుగు, హిందీ, హాలీవుడ్ సినిమాల పంపిణీ వ్యాపారం మొదలుపెట్టారు. టీకాల తయారీలో పెట్టుబడులు, గ్యాస్ స్టేషన్లు నిర్వహించారు. పలు కంపెనీలో లాభాలు, నష్టాలు చవిచూచారు. తన బోస్టన్ కంపెనీకి భారత దేశం నుంచి 2500 మంది యువకులను అమెరికా తీసుకొచ్చి ప్రోత్సహించి మంచి స్థితి కల్పించారు. ఇప్పుడు వారు పలు కంపెనీలు పెట్టి స్థిరపడి అనేక మందికి సహాయం అందిస్తున్నారు. ఇదంతా కోట సుబ్రహ్మణ్యం ఆలోచన నుంచి వచ్చిందే. యువత చిన్న ఉద్యోగాలతోనే సంతృప్తి చెందకుండా ఎదగాలి. ఇంకా బాగా ఎదగాలి. ఎదిగి మరికొందరికి సహాయం అందించాలన్న కోట సుబ్బు ఆలోచనలను ఆచరణలతో పెట్టడానికి ముందుకు వస్తున్నారంటే అదంతా కోటస్ఫూర్తితోనే అని అభినందించాలి. ఒక లక్ష్యాన్ని చేరుకోవటానికి ఐఐటి ఇంజనీరింగ్ చదవాలనే లేదు. తన ఆలోచన విధానాలతో వినూత్నమైన ప్రయోగాలు చేసుకుంటూ వెళితే కచ్చితంగా విజయం సాధిస్తారని కోట సుబ్రహ్మణ్యం అన్నా రు. అందువలనే సుబు కోటను ఎందరో మహాను భావులు కొనియాడుతున్నారు, అభినందిస్తున్నారు. బెంగళూరు నుంచి కొంతమంది అంధ పిల్లలు అమెరికా వచ్చి అందరూ మెచ్చే విధంగా నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఇది చూసిన కోట సుబ్రహ్మణ్యం బెంగళూరులో నిర్వహిస్తున్న సమర్ధానం ట్రస్టుకు మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చారు. క్రికెట్



జట్టును ప్రోత్సహించి కామన్వెల్త్ దేశాలకు తీసుకెళ్లి ఆటలు ఆడించారు. అమెరికాలో పుట్టిన అంధ బాలికలతో ఒక క్రికెట్ జట్టుకు శిక్షణ ఇప్పించడానికి బెంగళూరుకు పంపించారు. జేఎన్టీయూకే లో ఇంక్యుబేషన్ కేంద్రం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆంత్ర పెన్యూర్లుగా మార్చడానికి సుబు కోట ఫౌండేషన్ ద్వారా కోటి విరాళం ఇచ్చారు. తన తండ్రి స్వగ్రామం రేపల్లె వద్ద వడ్డీ వారి పాలెంలో సినీనటి సావిత్రి నిర్మించిన పాఠశాలలోని విద్యార్థులకు చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థులకు రవాణా సదుపాయం కల్పించారు. 60 సంవత్సరాల క్రితం డిగ్రీ అందుకున్న తనను ఆ పాఠశాల నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని సుబ్బు కోట అన్నారు. ఇటీవల కాకినాడ జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ అందుకోవటం జీవితంలో మర్చిపోలేని మధురమైన జ్ఞాపకం అని ఆయన అన్నారు. చిన్ననాటి నుంచే జీవితంలో ఎదగాలన్న పట్టుదలకు నిదర్శనమే, కోట సుబ్రహ్మణ్యం ఒక ఉదాహరణ. అందుకే అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, దేశ ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్పీ బాలసుబ్రమణ్యం, హిల్లరి క్లింటన్ తో పాటు ఇంకా ఎందరో మహానుభావుల స్నేహం చిరస్మరణీయం.

# సుపరిపాలన - తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు జులై 12 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమితో ఏర్పాటు చేసి ఏడాది పుట్టిన సందర్భంగా పామర్రు మండల పరిధిలోని కొండిపర్రు గ్రామంలోనూ, పామర్రు టౌన్ ఇందిరానగర్ లోను జరుగుతున్న సుపరిపాలన - తొలిఅడుగు కార్యక్రమంలో





ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి గత ఏడాదికాలంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందించిన పథకాలు, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను గూర్చి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు డ్రైనేజీ సౌకర్యం లేక మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోందని ఆ సమస్యను పరిష్కరిం చాలని ఎమ్మెల్యేని కోరారు. అలాగే స్మశానానికి పోవు రహదారి శిథిలావస్థకు చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రహదారి ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై ఆయన స్పందిస్తూ అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, గ్రామ సర్పంచి పసుపులేటి రుక్మిణి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మీదాసు, మండల అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కార్యదర్శి ఈడే నాని, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, నూకారపు వీరాంజనేయులు, ఇందిరానగర్ వార్డు సభ్యుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన ఇందిరానగర్ లోని తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యకర్త ఇంటిలో పల్లెనిద్ర చేశారు.

### నీటి సంఘాల ఆధ్వర్యంలో

# కరువు కాలువ పూడికతీత పనులు





**తోట్లవల్లూరు జూలై 12 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం నీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు కాసరనేని వాసు ఆధ్వర్యంలో ఉయ్యూరు బస్టాండ్ పక్కనుండి వెళ్తున్న కరువు



కాలువ పూడికతీత పనులు చేపట్టారు. ఈ కాలువ గుర్రపుడెక్కతో నిండిపోయి నీరు పారుదల లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో నీటి సంఘాల ఆధ్వర్యంలో పనులను చేపట్టి పూడిక, గుర్రపు డెక్కలను తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా కాసరనేని వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి సాగునీరు అందించే విషయంలో తగు ప్రణాళికలు రూపొందించిందన్నారు. అందులో భాగంగా కరువు కాలువ పూడికతీత వలన ఉయ్యూరు, పమిడిముక్కల మండలాలలో 3,000 ఎకరాలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందే విధంగా ప్రణాళిక సిద్ధం చేసామని ఆయన తెలిపారు. కూడికతీత పనులు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పేర్ని నానిపై టీడీపీ నేతల ఫైర్...

### తాలుకా పిఎస్‌లో ఫిర్యాదు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పేర్ని నానిపై బందరు మండల టీడీపీ నాయకులు తాలుకా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో పేర్ని నాని చేసిన విద్వేషకరమైన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల టీడీపీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్టేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కన్ను కొడితే చీకట్లో అన్నీ అయిపో వాలి అంటూ పేర్ని నాని వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కాటం మధుసూదనరావు, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు తలారి సోమశేఖర్, పార్టీ నాయకులు లంకే శేషగిరి, వక్కపట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జి కొండూరు పీఏసీఎస్ అధ్యక్షులుగా పజ్జూరు శ్రీనివాసరావు నియమకం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు గ్రామానికి చెందిన పజూరు శ్రీనివాసరావును మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో జి కొండూరు పిఎ సి ఎస్ చైర్మన్ గా నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ప్రతిఫలం ఉంటుందని రుజువు చేస్తూ పజ్జురు శ్రీనివాసరావు తాపీ మేస్త్రిను పిఏసిఎస్ అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగింది శ్రీనివాసరావు



మాట్లాడుతూ జి కొండూరు రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తనకు ఈ పదవ రావటానికి కృషి చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి ఎంపీ కేశినేని శివనాథ్ కి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు మండల పార్టీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య ) కార్యదర్శి లంక రామకృష్ణ స్థానిక టిడిపి నాయకులు ఎన్ డి ఏ కూటమి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## అలివేలు మంగ పద్మావతికి భక్తిశ్రద్ధలతో సారి సమర్పణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వేక నూరు గ్రామంలో కొలువై ఉన్న అలివేలుమంగా పద్మావతి సమేత సంతాన వెంక టేశ్వర స్వామివారి ఆల యంలో అమ్మవార్లకు భక్తు లు ఆషాడ సారె సమర్పించారు. శనివారం ఆలయంలోని అలివేలుమంగా పద్మావతి అమ్మవార్లను విశేషంగా అలంకరించి ప్రత్యేకపూజలు అర్చనలు జరిగాయి. మహిళలు సారే సామా గ్రిని చేతబూని మేళ తాళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మ వారికి పసుపు, కుంకుమ, అరిసెలు, గారెలు, పూర్ణాలు, కజ్జికాయలు, రవ్వ ఉండలు,చలిమిడి, వడపప్పులతో పాటు పలు రకాల స్వీట్లు,టెంకాయలు, సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడి, గోవింద నామ స్మరణతో మార్మోగింది. ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడ సారె



**నాగాయలంక జులై 12 మేజర్ న్యూస్ :** మండలం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడ సారె తీసుకొని ము త్తైదువులు అమ్మవారి భక్తులు వినయకుడి గుడి దగ్గర నుండి మేళతాళాల తో బయలుదేరి అమ్మవారి నామ స్మరణ చేయుచూ అమ్మవారికి చీరా సారే పసుపు కుంకుమ్మలు సమర్పించారు. అనంతరం అ మ్మవారి ప్రసాదం భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చిట్టా సాంబ శివరావు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పేకాట శిబిరంపై స్పెషల్ టీం దాడి

**కంచికచర్ల జులై 12 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొట్టుముక్కల శివారు అటవీ ప్రాంతంలో భారీ పేకాట నిర్వహణ చేస్తుండగా శనివారం పేకాట శిబిరం పై స్పెషల్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు విశ్వసినీ సమాచారం ప్రకారం తెలిసింది. గొట్టుముక్కల అటవీ ప్రాంతంలో గోప్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై స్పెషల్ టీం దాడి జరిగిన సమయంలో పేకాట నిర్వాహకులు ఆటగాళ్లు పరిగెత్తడంతో పలువురు సొమ్మసిల్లి అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. అస్వస్థకు గురైన ఒక వ్యక్తిని కంచికచర్ల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ అంబులెన్స్ లో విజయవాడ తరలించినట్లు తెలిసింది. ఒక్కసారిగా స్పెషల్ టీం డాడీ నిర్వహించడంతో పేకాట రాయుళ్లు ద్విచక్ర వాహన సైతం వదిలేసి పరారయ్యారు.ఈ దాడిలో స్పెషల్ టీం పలువురిని అదుపులోకి తీసుకొని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. నగదు పెద్ద మొత్తంలో దొరికినట్లు సమాచారం.

## పంట కాలువలో నీరు సక్రమంగా అందేలా అధికారులు పనిచేయాలి : ఎమ్మెల్యే కాగిత



**పెడన, మేజర్ న్యూస్ :** రైతులకు పంటలు ఎండి పోకుండా శివారు ప్రాంతం వరకు నీరు అందేలా కాలువలలో నేటి సరఫరా సరిచూ సుకో వాలని ఇరి గేషన్ అధికారు లను స్థానిక ఎమ్మెల్యే కాగితా కృష్ణ ప్రసాద్ ఆదేశించారు. ఈ మేరకు పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఇరిగేషన్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాటా డుతూ రైతుల ఎదుర్కొంటున్న నీటి సమస్య గురించి ఇరిగేషన్ ఈ ఈ, డి ఈ, జెఈలతో సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడి గుడ్లవల్లేరు లాకులు ద్వారా వచ్చే పంట నీరును సక్రమంగా అందించాలని, దిగుప్రాంతమైన కృత్తివెన్ను మండలానికి పూర్తిస్థాయిలో నీరూ అందించి రైతులని ఆదుకోవాలని అలాగే మల్లేశ్వరం వంతెన దగ్గర 5 అడుగుల నీరు వచ్చేలా మెయింటైన్ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో డి సీ చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పేర్ని నానీ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం



### జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** వైసీపీ అవనిగడ్డ సభలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షునిగా పేర్ని నానీ చేసిన విద్వేషకర వ్యాఖ్యలపై జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పేర్ని నానీ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం అన్నారు. తక్షణమే నానీ వ్యాఖ్యలు ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో పని చేసిన వ్యక్తి చేస్తున్న వ్యాఖ్యలు సమాజాన్ని ఎటువైపు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నారో ప్రజలందరూ అర్థం చేసుకోవాలని సూచించారు. రప్పా రప్పా అని పైకి చెప్పకుండా చీకట్లో కన్నుకొట్టి పని పూర్తి చేయాలి అంటూ పేర్ని నానీ చేసిన వ్యాఖ్యలతో వైసీపీ శ్రేణులకు ఎలాంటి సంకేతం ఇచ్చారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వైసీపీ నాయకుల వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ఇలాంటి నాయకులు రేపు ప్రజల స్క్రూటినీలో నిలబడలేరని స్పష్టం చేశారు. గుడ్డ కాల్చి ఎదుటివాడిపై వేద్దామంటే సహించేది లేదన్నారు. వైసీపీ నాయకులు ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని స్పష్టం చేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడా దిలోనే అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గంలో రూ.822 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని తెలి పారు. ఈ మేరకు స్పష్టమైన వివరాలతో కరపత్రం కూడా విడుదల చేశామన్నారు. దివిసీమ జీవనాడి పులిగడ్డ ఆక్విడెక్టును స్వర్గీయ మండలి వెంకట కృష్ణా రావు హయాంలో విస్తరిస్తే, మండలి బుద్ధప్రసాద్ ఆక్విడెక్టును పరిరక్షించుకుంటూ వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఆక్విడెక్ట్ మరమ్మత్తులకు రూ.53 లక్షలు మంజూరు అయితే కనీసం పనులు చేయిం చని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ శిథిలావస్థకు చేర్చారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో రూ.కోటికి పైగా నిధులతో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆక్విడెక్ట్ సమగ్ర అభివృద్ధి చేస్తుంటే కేవలం రంగులు వేశారని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. ఆక్విడెక్టుకు నీటి వృధా అరికట్టే చర్యలు, సర్ ప్లస్ ఎస్కేప్ అభివృద్ధి, నూతన హ్యాండ్ రైలింగ్ ఏర్పాటు, పెయింటింగ్ పనులు ఇప్పటికే పూర్తి చేశారని, ఇంకా లాక్ ఛాంబర్స్ అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క పంట కాలువను, మురుగు కాలువను పట్టించుకోని గత ఎమ్మెల్యే సిం హాద్రి రమేష్ చిల్లులు పడిన షట్టర్లతో రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తే, కూటమి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గంలో పంట కాలువలకు తొలి ఏడాదిలోని 43 నూతన షట్టర్లు ఏర్పాటు చేశారన్నారు. రైతులకు సమర్థవంతమైన సాగునీరు, మురుగునీరు వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, ఎంపీటీసీ బొప్పన భాను, పార్టీ కోడూరు, చల్లపల్లి టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, బొందలపాటి వీరబాబు, సీనియర్ నాయకులు సిద్ధినేని అశోక్ నాయుడు, నాగాయలంక మండల జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, నాయకులు యలవర్తి నాగ మునీంద్రరావు (చిన్నా), కమ్మిలి సాయి భార్గవ, కొండవీటి పాండురంగారావు పాల్గొన్నారు.

# తీవ్ర జ్వరంతోనూ పోలీస్ విచారణకు హాజరైన వంశీ..



**గన్నవరం, జులై 12, మేజర్ న్యూస్ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తీవ్ర జ్వరం తోనూ శనివారం గన్నవరం పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరయ్యారు. మైనింగ్ కేసులో ప్రతి నెలలో రెండవ శనివారం ఆయన పోలీస్ స్టేషన్‌కు విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఆయన ముక్కు రంధ్రం పూడిపోవడంతో శ్వాస తీసుకోవడానికి సమస్య ఏర్పడగా ఆపరేషన్ కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. ఆపరేషన్ తర్వాత గుండెకు సంబంధించి సమస్య వచ్చినట్లుగా డాక్టర్లకు అనుమానం రావడంతో శనివారం ఉదయం వైద్యులు ఆయనకు ఎన్జియోగ్రామ్ చేశారు. ఈ క్రమంలో ఆయన తీవ్ర జ్వరానికి లోనయ్యారు. అయినా కోర్టు ఆదే శాలను గౌరవించి గన్నవరం పోలీస్ స్టేషన్ కు వచ్చారు. సీఐ శివ ప్రసాద్ ఆయనను విచారించా రు. అనంతరం హనుమాన్ జంక్షన్, ఆత్కూర్ పోలీస్ స్టేషన్లకు వెళ్లి సంతకాలు చేశారు. ఆయన వెంట అభిమానులు ఉన్నారు. ఆరోగ్య పరిస్థితులు సహకరించకపోయినా.. న్యాయ వ్యవస్థ మీద ఉన్న అపారమైన గౌరవంతో పోలీస్ స్టేషన్లకు వెళ్లడం జరుగుతుందని వంశీ తెలిపారు. విచారణ తర్వాత తిరిగి వైద్యం కోసం విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు.

# మాజీ మంత్రి పేర్ని నాని మతి భ్రమించి మాట్లాడుతున్నారు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పేర్ని నాని మతిభ్రమించి మాట్లాడు తున్నారని, బియ్యం అక్రమాల కేసులో ప్రభుత్వానికి కోటి రూపాయల రికవరీ కట్టిన పేర్ని నాని కూడా మాట్లాడితే ఎలా అని అవనిగడ్డ నియోజకవర్గ పరిశీ లకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక మూడవ వార్డులో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో జరి గిన సుపరిపాలన లో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొ న్న కనపర్తి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కు భయపడి మచిలీపట్నంలో పోటీ చేయని చరిత్ర పేర్ని నాని కొడుకుని పోటీకి దింపి ఘోర పరాజయం మూటగట్టుకున్న ఇటువంటి మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ నాయకులకు ప్రజలలో తిరిగే అర్హత లేదన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలం లో చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న సంక్షేమ కార్యక్రమాలు మాత్రం పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారు అన్నారు. తల్లికి వందనం డీఎస్సీ నోటిఫికేషన్ పింఛన్ల పెంపు వంటి పథకాలు సంవత్సర కాలంలో అమలు చేయడంలో చేయడం తో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. పలు ప్రాంతాల్లో మంచినీటి సమస్య గుర్తించామని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి ప్రసాద్ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి లతో మంచినీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. లేదన్నారు. కూటమి ప్రభుత్వం పోలవరం అమరావతి నిర్మాణాలతో ప్రగతి పథంలో ఉందన్నారు. సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావును కనపర్తి లను మొగల్ మరాత్ దుశ్శాలు వాలతో సత్కరించారు. సాయంత్రం చిట్టిబాబు ఆధ్వర్యంలో మండల పరిధి లోని మోదుమూడి గ్రామంలో ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి, నాగాయలంక, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, అవనిగడ్డ పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీ నారాయణ, బచ్చు రఘునాథ ప్రసాద్. మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, బండే రాఘవ,ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం బాబురావు, నాయకులు దేగల రాఘవ, కంచర్ల ఆనంద్, విశ్వనాథపల్లి పాప, ఘంటసాల రాజమోహన్రావు. అన్నపరెడ్డి రామదాసు, గుగ్గిలం శ్యాం కుమార్, అడపా శ్రీను, రావి రత్నగిరి. మలిశెట్టి సత్యనారాయణ, కర్ర సుధాకర్, ఉప్పల ప్రసాదులతోపాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# చంద్రబాబు పచ్చిమోసగాడు

### ఉచితబస్సు పథకంతో మధ్యలోనే దించేస్తారు

### వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని

### అవనిగడ్డలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అమలు చేయలేని హామీలతో గద్దెనెక్కిన కూటమి పాలనలో నిత్యం సమస్యలతో సతమతవుతున్న ప్రజలు చంద్రబాబు ఇచ్చిన హామీలను మర్చిపోయారని, చంద్రబాబు ఎంత పచ్చి మోసగాడో జనాలకు చెప్పాలని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయ ప్రాంగణంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ 2015 నుంచి నిషేధిత జాబితా(చుక్కల భూమి)లో ఉన్న భూములకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విముక్తి కలిగిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటికి మళ్ళీ తాళాలు వేసి చుక్కలు భూములుగా మార్చారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి చుక్కల భూములకు విముక్తి కలిగించేందుకు ఎంతో కష్టపడ్డారని ఆయన కృషి ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా 40వేల ఎకరాలకు విముక్తి కలిగిందన్నారు. ఈ సమస్య వల్ల ఇబ్బందులు పడుతున్న రైతుల వద్దకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్ళి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంక ఎవరూ చుక్క పెట్టకుండా వేసిన తాళాలు బద్దలు కొడతారని దమ్ముగా చెప్పాలన్నారు. పదవులు రాకముందు ఎవరు తప్పుచేసినా, ఎక్కడ ఏ సమస్య వచ్చినా ప్రశ్నిస్తానని ప్రగల్భాలు పలికిన పవన్ కళ్యాణ్ పాలనను గాలికొదిలేసి తిరుగుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. ఆయనకు ముందు వెనుక 30 మందిచి గన్ మెణన్లు ఉంటున్నారని, పార్టీని నడపలేనని చెప్పిన పవన కళ్యాణ్ జనసేన పార్టీ కార్యాలయం కోసం పది, పన్నెండస్థుల భవనం కడుతున్నారని విమర్శించారు. ఆయన ప్రతివారిని పట్టుకుని వదిలేస్తారని, ప్రతిదీ పట్టుకోవడం వదిలేయడం పవన్ కళ్యాణ్ నైజమన్నారు. చంద్రబాబుకు ఏ కష్టం వచ్చినా జగన్ చెల్లి షర్మిళ, చిరంజీవి తమ్ముడు పవన్ కళ్యాణ్ బయటకొస్తారని లేదంటే వారు కనబడరని పేర్ని నాని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతసేపు లోకేష్ బాబుని రుద్దేయాలని చూస్తున్నారని, పుట్టపర్తిలో జగన్ వేయించిన బల్లలపై కూర్చుని తల్లికి వందనం లోకేష్ ఆలోచనలో నుంచి పుట్టిన గొప్ప పథకమని నిస్సిగ్గుగా ఆబద్ధాలు ఆడారన్నారు. ఎవరు ఏమి అనుకున్నా ఆయనకు సిగ్గులేదని, 40 ఏళ్ళ అనుభవమంతా అబద్ధాలు, మోసాలు చేయడానికే ఉపయోగపడిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎంత బాగా పరిపాలన చేశారో, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏ విధంగా మోసం చేస్తున్నారో ప్రతి ఇంటికీ వెళ్ళి చెప్పాలని కార్యకర్తలు, నాయకులకు పేర్ని పిలుపు నిచ్చారు. మీరు పడుతున్న అవమానాలు, కసి, కోపం కడుపులోనే ఉంచుకుని సమయం వచ్చినపుడు ఇచ్చేయాలని మనకు రప్పా రప్పాలు అవసరం లేదని, జగన్మోహన్ రెడ్డి ప్రతి మాటా ఒక తూటాలా పనిచేయాలన్నారు. మన పార్టీకి 29 అనుబంధ విభాగాలున్నాయని, గ్రామ కమిటీలు వేసుకుని మీరంతా నడుం కట్టి పనిచేస్తే చాలని మనకు ఉద్యమాలు, పోరాటాలు అవసరం లేదన్నారు. పులిగడ్డ అక్విడెక్టుకు రంగులు వేయించి ఆ కట్టడం తానే కట్టించినట్టు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆనంద పడుతున్నారని, రూ.109 కోట్లు నాబార్డు నిధులు మంజూరు చేయించిన ఎదురుమొండి వారధిని నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు హితవు పలికారు. గత ప్రభుత్వంలో పనులు ప్రారంభించిన అవనిగడ్డ కోడూరు రోడ్డుని పర్సంటేజీల కోసం ఏడాది పాటు పనులు ఆపించిన ఘనత బుద్ధప్రసాద్, దక్కిందన్నారు. అక్రమ రేషన్ బియ్యం పట్టుకుంటే డిఎస్పీనే



బెదిరించే పరిస్థితి వచ్చిందంటే కూటమి పార్టీ నాయకులు ఎంత బరితెగించారో అర్ధమవుతుందన్నారు. లోకేష్ ని సీఎం చేయడం కోసం చంద్రబాబు పవన్ కళ్యాణ్ ని మోసం చేస్తున్నారని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. ఇటీవలె మచిలీపట్నంలో పర్యటించిన లోకేష్ ఐఏఎస్, ఐపీఎస్, జిల్లా అధికారలను వాడు, వీడు అంటూ సంబోధించడం ఎంతవరకూ సమంజశమన్నారు. 2029 ఎన్నికల వరకూ అవసరం లేదని, అవకాశం వచ్చినా కూటమి నేతలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. మహిళలు, రైతులు, ఉద్యోగులు, యువకులు, నిరుద్యోగులు అని తేడా లేకుండా అన్ని వర్గాల వారిని చంద్రబాబు మోసం చేశారని మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకుడు జెట్టి గురునాధం అన్నారు. కూటమి ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన హామీలు, చేసిన మోసాలను ప్రొజెక్టర్ ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, పెనమలూరు నియోజకవర్గం ఇన్చార్జి దేవా భక్తుని చక్రవర్తి పార్టీ యువనేత సింహాద్రి వికాస్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాళీ, గుడివాడ పార్టీ నాయకులు శశిభూషణ్, పార్టీ రాష్ట్ర బూత్ కమిటీ అధ్యక్షుడు దోవారి పూర్ణసాగర్, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, అవనిగడ్డ, ఘంటసాల, కోడూరు, చల్లపల్లి జెడ్పీటీసీలు లక్ష్మీనారాయణ, మురళి, సత్యనారాయణ, కళ్యాణి, ఎంపీపీలు తుంగల సుమతీదేవి, వేమూరి రజనీకుమారి, పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండల అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పరిశె మాధవరావు, భోగాది శేషగిరిరావు, గరికపాటి వెంకటేశ్వరరావు, శీలి వెంకట సత్యనారాయణ, వేమూరి వెంకట్రావ్, పార్టీ నాయకులు నలుకుర్తి పృధ్వీరాజ్, సర్పంచ్ గొరుముచ్చు ఉమాతో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభల ర్యాలీలో వేలాదిగా పాల్గొనాలి




**జగ్గయ్యపేట, జులై 12,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ ( సి పి ఐ )కి ఎంతో ఘన చరిత్ర కలిగిన జగ్గయ్యపేటలో ఆగస్టు నెల 1,2 తేదీలలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఆర్టీసీ డిపో రోడ్డు లోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభల వివరాలను ఆయన వెల్లడించారు. ఆగస్టు ఒకటో తేదీన ఉదయం 10 గంటలకు డిపో సెంటర్లో ఉన్న పిల్లలమర్రి భవన్ నుండి బలుసుపాడు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అదే సెంటర్లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. 2వ తేదీ ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన కోరారు. ఒకటవ తేదీన జరిగే ప్రదర్శనలో వేలాదిమంది కార్మికులు కర్షకులు, రైతులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలో పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందిన జగ్గయ్యపేటను పారిశ్రామిక కారిడార్ గా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జగ్గయ్యపేట ప్రాంతంలో కార్మిక సంఘాలను స్థాపించి కార్మికుల పక్షం గా ఎన్నో పోరాటాలను చేసిన మాజీ శాసనసభ్యులు పిల్లల మర్రి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. జగ్గయ్యపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, డంపింగ్ యార్డ్ తరలింపు, నియోజకవర్గంలోని మున్నేటి పై ఏర్పాటు చేసిన పోలంపల్లి ప్రాజెక్టు తో పాటు లింగాల వద్ద ఉన్న బ్రిడ్జి,కే.అగ్రహారం వద్ద పాలేటి పై ఉన్న బ్రిడ్జి శిధిలావస్థకు చేరినందున నూతనంగా బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలపై కూడా ఈ మహాసభలలో చర్చించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,సహాయ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, మండల సహాయ కార్యదర్శులు భోగ్యం నాగులు,షేక్ కరీం,నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అన్నదానానికి విరాళాలు వెల్లువ



**జగ్గయ్యపేట, జూలై 12,మేజర్ న్యూస్ :** తిరుమలగిరి గ్రామంలో వేంచేయున్న కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలగిరిశ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకమునకు విజయవాడ వాస్తవ్యులు పిల్లుట్ల నరసింహారావు సత్యవతి 12,000 రూపాయలు, ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు పిడికిటి సమిత 10,116, పెద్ద మోదుగు పల్లి వాస్తవ్యులు తిక్కినేని నరేంద్ర కుమార్, ప్రణవి. 10,116 రూపాయలు విరాళంగా ఇచ్చి నా రు వారికి ఆలయ ప్రధానఅర్చకులు తిరునగరి రామకృష్ణమ్మచార్యులు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి శ్రీ స్వామివారి శేష వస్త్రములు, ప్రసాదాలు అందజేశారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి నూతక్కి వెంకట సాంబశివరావు, ధర్మకర్తల మండల చైర్మన్ వారు తెలియజేశారు.

## లోకేష్ పేరెత్తె అర్హత బియ్యం దొంగకు లేదు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ పేరు ఎత్తే కనీస అర్హత చిడతల అప్పారావుగా పేరు గాంచిన బియ్యం దొంగ పేర్ని నానీకి లేదని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. దొంగ బియ్యం కేసులో తన భార్యను అడ్డు పెట్టుకొని జైలుకి వెళ్లకుండా తప్పించుకొని తిరుగుతూ ఇతరులపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో కనపర్తి విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా రప్పా, రప్పా అంటూ నరికేసినా వారికి ఇంకా సిగ్గు రాలేదని అన్నారు. ఇలాంటి భాష మాట్లాడిలోకే జగన్ ముఠాను ప్రజలు అసహ్యించుకున్న వారిలో మార్పు రాక పోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని అన్ని విధాలా నష్ట పరిచి, పెట్టుబడులు, పరిశ్రమలు రాకుండా శాంతి భద్రతల సమస్యలు సృష్టించాలని వైకాపా నేతలు కుట్ర పన్నారని అన్నారు. ఎంత రెచ్చగొట్టినా పోలీసులు తమను అరెస్టు చేసి కేసులు పెట్టటం లేదన్న మనో వేధన వైకాపా అగ్ర నేతల్లో కనబడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల కూటమి ప్రభుత్వానికి సహకరించటమే కాక తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటన ఇవ్వటం, భారీగా పరిశ్రమలు రావడం, ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడం లాంటి పథకాలతో జగన్ కు లండన్ మందులు పనిచేయక నిద్రలేని రాత్రులను గడుపుతున్నాడని అన్నారు. జగన్ అధికారంలోకి రాగానే చంద్రబాబు, లోకేష్ లను బయటకు రాకుండా వారిపై దాడులు చేయించటం, వారి కుటుంభ సభ్యులపై వ్యక్తిత్వ హననానికి పాల్పడటం లాంటి నీచమైన పనులకు పాల్పడబట్టే వారికి ఈ గతి పట్టిందని అన్నారు. నాని, అంబటి రాంబాబు లాంటి పిట్టల దొరల మాటలకు తెలుగుదేశం కార్యకర్తలెవరూ భయపడరని, మంత్రి నారా లోకేష్ పేరెత్తితే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని కనపర్తి హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కర్రా సుధాకర్ మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జనార్ధనరావు, మెండు లక్ష్మణరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**విజయవాడ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందించారని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ పేర్కొన్నారు. శనివారం 13వ డివిజన్ లో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్, తల్లికి వందనం పథకాలు అందాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలకు నిద్రపట్టక ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు దేపడుతున్నారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నా మన్నారు. అదేవిధంగా అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించి పేదల కడుపు నింపుతు న్నామని, ఉచిత ఇసుక అంద జేశామని ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు.

### పలువురికి ఆర్థిక సహాయాలు అందించిన గద్దె క్రాంతి

13వ డివిజన్‌కు చెందిన బడ్డీకొట్టు వ్యాపారి కేసిబోయిన సుబ్బారావు బడ్డీ కొట్టులో దొంగలు పడి కొంత సొమ్ము, వస్తువులు దోచుకోగా అతనికి గద్దె క్రాంతి కుమార్ సొంత నిధులతో 10,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే అరంగి ఉమామహేశ్వరరావును కొందరు ఏటీఎం వద్ద మోసం చేసి అతని అకౌంట్ నుంచి పదివేలు కాజేయగా అతనికి కూడా 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. దివ్యాంగురాలైన కిలాని పద్మావతికి పెన్షన్ రాకపోవడంతో ఆమెకు 5000 ఆర్థిక సాయం అందించారు. కట్టెల పోయితో ఇబ్బంది పడుతున్న గుండు శాంతికి 6200 పెట్టి గ్యాస్ కనెక్షన్ ఇప్పించి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మమ్మినేని ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఎవరికీ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి తన వ్యక్తిగత నిధుల నుంచి ఆర్థిక సహాయం అందించి ఆయా కుటుంబాలను ఆదుకుంటున్నారని ఇటువంటి శాసనసభ్యులు తూర్పు నియోజకవర్గానికి ఉండటం తూర్పు నియోజకవర్గం ప్రజలు అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో నూతి శ్రీనివాసరావు, శొంఠి నాగేశ్వరరావు, మాదిరెడ్డి రవికిరణ్, కొర్రపాటి శ్రీను, శ్రీమన్నారాయణ, రామారావు, హారిక, సాయి లక్ష్మి, జ్యోతి, కల్పన, దుర్గారావు, నాగూరు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రిన్సిపల్ జడ్జి గుత్తుల గోపికకు న్యాయవాదుల సన్మానం



**నందిగామ, జులై 12, మేజర్ న్యూస్:** సబ్ జైల్ తనిఖీ నిమిత్తం విచ్చేసిన కృష్ణాజిల్లా ప్రిన్సిపల్ జడ్జి, కృష్ణాజిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ గుత్తల గోపిని కోర్టు హాలులో నందిగామ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కెవి కృష్ణయ్య,16వ అదనపు జిల్లా జడ్జి పి. శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి వి.సత్య లక్ష్మి ప్రసన్న, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్,బార్ జాయింట్ సెక్రెటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, లైబ్రేరియన్ షేక్ ఆజాద్, బార్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కస్తాల చరణ్, సీనియర్ న్యాయవాదులు యర్రంరెడ్డి బాబురావు, బొందలపాటి రామకృష్ణ, మన్నెం నారాయణ రావు, ఈశ్వర ప్రగడ రంగారావు, కన్నెగంటి జీవరత్నం, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, కొనకంచి శ్రీనివాసరావు, షేక్ సైదా,పెసరమెల్లి సురేష్, వేల్పుల స్వామి, గుర్రాల వెంకటరత్నం, బొబ్బిళ్ళ పాటీ భాస్కరరావు, కొమ్మినేని మౌలేశ్వరరావు, చెరుకుమల్లి రామారావు, ఆనందం విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోర్టులో ఉన్న సమస్యల గురించి సీనియర్ న్యాయవాదులు జిల్లా జడ్జి గుప్తల గోపికి వివరించగా వారు సమస్యలు విని సానుకూలంగా స్పందించినారు.

# ప్రభుత్వ ఆదేశాలు బేకాతర్...

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన నిజాలు..

### పాఠశాలలో పిటిఎం 2.0 నిర్వహణపై పలు ఆరోపణలు...

**పెనుగంచిప్రోలు, జులై 12, మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామంలోని కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గత గురువారం నిర్వహించిన పిటీఎం 2.0 కార్యక్రమాన్ని అధికారులు ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నిర్వహించలేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసేలా అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. దీనిలో భాగంగా ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, బ్యాగ్‌తో పాటు పాఠశాలలో మధ్యాహ్నం నిర్వహించే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో అందజేస్తున్న సన్న బియ్యంతో వంటచేసి విద్యార్థులు, తల్లిదండ్రులు, కార్యక్రమానికి వచ్చిన అతిథులతో కలిసి సహపంతి భోజనం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను బేకాతర్ చేయని అధికారులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథుల మెప్పు పొందేందుకు బయట కొనుగోలు చేసిన సాంబ మసూర్ బియ్యం తొ తయారుచేసిన వంటను అతిథులకు, విద్యార్థులతల్లిదండ్రులకు వడ్డించారు. అంతేకాకుండా ఈ వంటను కూడా పాఠశాల వంట ఏజెన్సీ వారు కాకుండా బయట వ్యక్తులను తీసుకువచ్చి వంటలు తయారు చేయించ డంపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలలో మా పిల్లలకు వడ్డించే భోజనాలే మాకు వడ్డిస్తే రుచి చూసే వాళ్ళం కదా అని వారు వాపోతున్నారు.ప్రభుత్వం పాఠశాలలకు అందజేస్తున్న సన్న బియ్యం బాగాలేక అధికారులు బయట నుంచి బియ్యం కొనుగోలు చేశారా అనే అనుమానాలు కూడా వారు వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులను, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను, స్థానిక మీడియా ప్రతినిధులను కూడా ఆహ్వానించకపోవడంపై పలువురు తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేకాతరు చేయని అధికారులపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.





### 17వతేదీ మాదిగల విజయోత్సవ సభకు తరలిరండి

**గుడ్లవల్లేరు జూలై 12 మేజర్ న్యూస్ :** ఈనెల 17వ తేదీన విజయవాడలో జరిగే మాదిగల విజయోత్సవ సభకు తరలిరావాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి శనివారం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సెంటరులో అంబేద్కర్ విగ్రహం సమతా స్థల్ వద్ద మాదిగల విజయోత్సవ సభ కరపత్రాలను ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో చట్టం చేయాలని, మాదిగలైన బి కేటగిరి వారికి విద్యా ఉద్యోగాలలో 7 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వివిధ సమస్యలపై ఈనెల 17వ తేదీ విజయవాడలోని హనుమంతరావు గ్రంథాలయం వద్ద జరిగే మాదిగల విజయోత్సవ సభకు రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చాట్ల అర్జున్ రావు, పరిసిపోగు పోలయ్య, రాయళ్ల, ప్రభాకర్ రావు, పేరయ్య, గంధం సైమన్ బాబు, కోలంటి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### వరినారుమడులకు సిద్ధమవుతున్న దివిసీమ రైతులు





**నాగయలంక జూలై 12 మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని వ్యవసాయ భూములలో దివిసీమ ప్రాంత రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. వ్యవసాయ పనుల్లో భాగంగా వ్యవసాయ భూములను కొంత భాగమును చదును చేసి దుక్కుదున్ని దమ్ముచేసి వరి విత్తనములు పొలాలలో చదును చేసిన మడులలో జల్లుతున్నారు. రైతులకు మాత్రం సకాలంలో నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు ఒక్కపట్ల వారి పాలెం లాకులు వద్ద నుండి భావదేవరపల్లి వైపు ప్రవహించు నీటి మార్గము గుల్లలమోత వైపు ప్రవహించు నీటి మార్గము విధానం వేచి చూస్తూ ఉన్న రైతులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు కాలువల పైన అజమాషి చేయు లస్కర్లు తెలియపరచుటలేదు పంట నీరు వచ్చే సమయములో పులిగడ్డ లాకులు ద్వారా నీటితో పాటుగా కాలువ వెంట వచ్చు చెత్త వ్యర్థాలతో కూడిన దిగువ ప్రాంతమైన దివి సీమ ప్రాంత కాల్వకు అవనిగడ్డ లాకులు లంకమ్మ మాన్యం వంతెన నుండి వచ్చుచున్న తూటికూరఆకులు బంకనాచు కుళ్ళినచెత్త ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రవహించుచున్నవి పాత పద్ధతిలో మాదిరిగా కాల్వలలో దిగి ఎక్కడ చెత్తను అక్కడే తొలిగించేలస్కర్స్ పర్యవేక్షణలేదని రైతులు అసహనము చెందుతున్నారు. సమస్యనువెంటనే పరిష్కరించి వ్యవసాయదారులకు మంచినీటి చెరువులకు సకాలంలో మంచి నీరు అందించి పాడి పంటలకు సకాలంలో నీరు అందించగలరని రైతులు కోరుచున్నారు



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999